క్లుప్తంగా

విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

అరసవల్లి: నగరంలోని ప్రశాంతినగర్ కాలనీలో ఉన్న సాయినాథుని మందిరంలో ఈనెల 11, 12 తేదీల్లో సుబ్రహ్మణ్య స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 11వ తేదీ ఉదయం 7.23 గంటలకు సుబ్రహ్మణ్య స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ, అగ్నిప్రతిష్ఠాపన, విశేష హోమాలు, అనంతరం 12వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్ణాహుతి, శాంతి కల్యాణం తదితర కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. కార్యక్రమాలకు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని, తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

రైతులకు మెరుగైన సేవలు



సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఖరీఫ్ సీజన్ అవసరాలే లక్ష్యంగా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా వరి, పచ్చిరొట్ట విత్తనాలు, ఎరువులు అందజేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న ఆర్బీకేల భవనాలు పూర్తిచేయాలని, నారాయణపురం కుడికాలువ శివారు భూములకు సజావుగా సాగునీరు చేరేలా మరమ్మతులు నిర్వహించాలలన్నారు. ప్రాథమిక సహకార సంఘానికి కార్యాలయం నిర్మాణం చేపట్టాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరితగతిన అందజేసే విషయమై చర్చించారు. సమావేశంలో మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు బొడ్డేపల్లి సుధాకర్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మురళీధర్‌బాబా, ఎంపీడీవో రమాదేవి, వ్యవసాయ శాఖ ఏడీఏ రజని, ఏవో సురేష్, ఎలక్ట్రికల్ ఏఈ వెంకటరమణ పాల్గొన్నారు.

మహిళా సంఘాలు బలోపేతం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీసీ గౌరీ

లావేరు: మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని వైకేపీ సీసీ ఎన్.గౌరీ అన్నారు. తాళ్లవలస గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా సంఘాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోందని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకుంటున్న రుణాలను ఆదాయాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. సమావేశంలో అంగన్‌వాడీ కార్యకర్త వెంకటలక్ష్మి, ఏఎన్ఎం భవానీ పాల్గొన్నారు.


యోగాపై అవగాహన



విద్యార్థులకు ఆసనాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీనివాసరావు

లావేరు: విద్యార్థి దశ నుంచే యోగా నేర్చుకోవాలని మురపాక శాఖాగ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గ్రంథాలయంలో విద్యార్థులకు యోగా, సూర్యనమస్కారాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకుడు పి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

నేత్రదానానికి ముందుకు రావాలి



నేత్రదాన పత్రాలను చైర్మన్‌కు అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: మరణానంతరం నేత్రదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పలువురు కోరారు. స్థానిక రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో పలువురు తమ నేత్రాలను మరణాంతరం దానం చేసేందుకు పత్రాలను రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావుకు శుక్రవారం అందించారు. పీవీకే రాజు జన్మదినం సందర్భంగా మిత్రులు రోటేరియన్ జె.కె.వెంకుబాబు, మాజీ ఎంపీపీ బి.గోవింద్ గోపాల్, సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి బి.మోహనరావు, పీవీకే రాజులు పత్రాలను సమర్పించారు. కార్యక్రమంలో పెంకి చైతన్య, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈనెల 14న ప్రపంచ రక్తదాన దినోత్సవం బాపూజీ కళామందిర్‌లో జరుగుతుందని, 50 సార్లుకు మించి రక్తదానం చేసిన దాతలు ముందుగా తమ పేర్లు రెడ్‌క్రాస్‌కు అందచేయాలని, వారికి కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ పి.జగన్మోహనరావు తెలిపారు.

శివారు భూములకు సాగునీరు



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎమ్మెల్యే కిరణ్‌కుమార్
- తోటపల్లి కాలువ పరిధిలో పర్యటన
- భూ సమస్యల పరిష్కారానికి హామీ

రణస్థలం: తోటపల్లి కాలువ పరిధిలో అక్కడక్కడా ఉన్న భూ సమస్యలను త్వరగా పరిష్కరించి జూలై ఒకటో తేదీ నాటికి శివారు ఆయకట్టుకు కూడా సాగునీరు అందిస్తామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ వెల్లడించారు. లావేరు, రణస్థలం మండలాల్లోని బొంతుపేట, రావాడ, రణస్థలం, వరిశాం గ్రామాల్లో నిలిచిపోయిన తోటపల్లి కాలువ భూప్రదేశాలను సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా రైతులతో మాట్లాడి భూముల పరిహారం పెండింగ్ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పేరు పేరునా రైతులతో మాట్లాడి ఒకరిద్దరి కారణంగా వందలాది మంది రైతుల పోలాలకు సాగునీరు అందడం లేదని.. సమస్య లేకుండా సహకరించాలని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఏ రైతుకు నష్టం లేకుండా పరిహారం అందేలా ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ఏఏ రైతుకు ఎంత భూమి కాలువలో పోతుందని, ఎంత పరిహారం ఇంకా ప్రభుత్వం నుంచి చేరాల్సి ఉందో స్పష్టమైన నివేదిక సిద్ధం చేయాలని తోటపల్లి, స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ రైతులకు చెందిన భూమి ఐదు, పది, 19 సెంట్లు పెండింగ్ వలన సుమారు 30 వేల హెక్టార్లకు చేరాల్సిన తోటపల్లి సాగునీరు శివారు ఆయకట్టు రైతులకు అందకుండా పోతుందని చెప్పారు. జూలై నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి తోటపల్లి కాలువ ద్వారా సాగుటిని ఆయకట్టుకు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. గ్రామస్థాయిలో సర్పంచులు, రెవెన్యూ, తోటపల్లి అధికారుల సమక్షంలో పెండింగ్ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు.

పరిశీలనలో తోటపల్లి జేఈ కె.రామలక్ష్మి, రణస్థలం జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, పిన్నింటి లక్ష్మంనాయుడు, ఆకల శ్రీనివాసరావు, మహంతి గురునాయుడు, పసుపురెడ్డి సురేష్, నాగం కనకరాజు, గొర్లె కోటి, గెడ్డపు వర్మ, గొర్లె కేశవరావు ఉన్నారు.

నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు

- వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు ఆ పార్టీ యువనేత ధర్మాన రామ్ మనోహర్‌నాయుడు అన్నారు. నగరంలోని 46వ డివిజన్ శాంతినగర్ కాలనీలో ఆలుగుబెట్టి నాగభూషణరావు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. శ్రీకాకుళం నగరంలోనే శాంతినగర్ కాలనీని ఒక మోడల్ కాలనీగా రూపొందిస్తామన్నారు. 46వ డివిజన్‌కు వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. కమిషనర్ చల్ల ఓబులేసు మాట్లాడుతూ శ్రీకాకుళం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రూ.16 కోట్లుతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నాయన్నారు. మురికివాడల సమగ్రాభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 24 గంటలు తాగునీరు అందించే ఏకైక కార్పొరేషన్ శ్రీకాకుళం అని చెప్పారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు మరో పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, కోటిపల్లి మోహనరావు, ఆబోతుల రామ్మోహన్ రావు, సుంకరి కృష్ణ, నిక్కు అప్పన్న, పీవీఎన్ రాజశేఖర్, పందిరి అప్పారావు, తవిటి నాయుడు, భట్లు, అలిగి దినేష్, కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

రాజశ్యామల యాగం ప్రారంభం



పూజలు చేస్తున్న భక్తజనం

లావేరు: పెదలింగాలవలస గ్రామంలో సర్పంచ్ లుకలాపు యశోద, ఏఎంసీ మాజీ డైరెక్టరు అప్పలనాయుడు దంపతుల ఆధ్వర్యంలో రాజశ్యామల అమ్మవారి యాగం శుక్రవారం ప్రారంభమైంది. గోపూజతో పాటు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విశాఖ శారద పీఠం కన్వీనర్ అరవెల్లి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ యాగం కార్యక్రమం జరిగింది. ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే మీసాల నీలకంఠంనాయుడుతో పాటు పలు పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొని పూజలు చేశారు. ఈనెల 11వ తేదీన యాగ కార్యక్రమానికి విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతిస్వామి, స్వాత్మా నందేంద్ర సరస్వతి పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొంటారని అప్పలనాయుడు అన్నారు.


ఉపాధి పనుల పరిశీలన



వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: గెడ్డకంచరాంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లాడుతూ.. నిబంధనల మేరకు రెండు పూటలా పని చేస్తే వేతనం గిట్టుబాటు అవుతోందన్నారు. ఉదయం ఏడు నుంచి పది గంటల వరకు, మధ్యాహ్నం మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు పని చేస్తే 272 రూపాయలు వస్తుందన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పనులు చేయాలని సూచించారు. పనిచేసే చోటు మౌలిక సదుపాయాలు కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి వేతనదారులు తీసుకువచ్చారు. అనంతరం గెడ్డకంచరాం–గదబపేట గ్రామాల మధ్య రూ. 5 లక్షలతో చేపట్టనున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, ఎంపీటీసీ సభ్యురాలు పి.మంగమ్మ, ఎంపీడీవో ఎస్.శ్రీనివాసరావు, ఏపీవో చోళ్ల సత్యనారాయణ, టీఏ లక్ష్మణరావు ఉన్నారు.

డ్రాయింగ్ పోటీలు



డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్: వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 33వ రోజు శుక్రవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందరర్భంగా డ్రాయింగ్ టీచర్ ఈశ్వరరావు విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ అధికారి ఎస్వీ రమణమూర్తి, సిబ్బంది రామమోహన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని బలగ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగీతం మాస్టారు ఎస్.ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యతోపాటు సంగీతంపై కూడా మక్కువ పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బలగ గ్రంథాలయ అధికారి పి.ఉగ్రేసేన, సహాయకురాలు అనిత తదితరులు ఉన్నారు.

సుగంధ ద్రవ్యాలతో అభిషేకం



అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని మొండేటివీధిలో ఉన్న శివకామేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిగాయి. ఆలయ అర్చకులు, షిరిడీసాయి సేవా సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాల అనంతరం అలంకరణ చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల తనిఖీలు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ లక్ష్మణరావు

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని కిమ్స్ ఆస్పత్రి సమీపంలో శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనాల తనిఖీలను రెండో పట్టణ పోలీసులు చేపట్టారు. రెండో పట్టణ ఎస్ఐ ఎన్.లక్ష్మణరావు తెలిపిన వివరాల మేరకు విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా చలానాలు ద్వారా ఫైన్‌లు కట్టించడం జరిగిందని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినవారిపై మూడు కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ద్విచక్ర వాహనదారులను ఆపి ట్రాఫిక్ నియమ నిబంధనలు, రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించినట్లు చెప్పారు.

పాఠశాలలకు జేవీకే కిట్ల తరలింపు

జి.సిగడాం: మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు జగనన్న విద్యా కానుకు కిట్లను శుక్రవారం నుంచి వాహనాల ద్వారా తరలిస్తున్నట్టు ఎంఈవో అరసాడ రవి చెప్పారు. ఈనెల 12న పాఠశాలలు ప్రారంభం రోజునే కానుకలను విద్యార్థులకు అందజేస్తామన్నారు.

'ఎంపికైన విద్యార్థులు హాజరవ్వాలి'

గార: మండలంలోని వమరవల్లి గురుకుల బాలికా విద్యాలయంలో 5వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన విద్యార్థులు ఈనెల 12వ తేదీలోగా హాజరవ్వాలని ప్రిన్సిపాల్ బి.అరుణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ ప్రాతిపదికన ఎంపికైన విద్యార్థులకు, ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం పంపించామన్నారు.

సంతోషిమాతకు పూజలు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలో వేంచేసిన సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో పూజలు చేసి, ఉద్యాపనులు, మహానివేదన, మహా హారతి నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్యాలయంలో.. అభివృద్ధి పరుగులు



పుష్కరిణి రోడ్డులో వేసిన జింకు రేకు షెడ్డు

- అరసవల్లి భక్తులకు మరిన్ని సౌకర్యాలకు చర్యలు
- శరవేగంగా మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణాలు
- దాతల సహకారంతో జింకు షెడ్ల నిర్మాణం

అరసవల్లి: ప్రత్యక్షదైవం సూర్యనారాయణ స్వామివారి సన్నిధిలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. రోజురోజుకీ ఆలయానికి భక్తుల తాకిడి పెరుగుతోంది. ఒకప్పుడు ఆదివారాలే జనాలు అన్న పరిస్థితి మారిపోవడంతో పెరుగుతున్న రద్దీకి తగిన ఏర్పాట్లు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్లు, రక్షణ చర్యలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ఆలయం ముందు జింకు రేకులతో షెడ్ల నిర్మాణాలు, ఇతరత్రా అభివృద్ధి పనులకు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఈఓ వి.హరిసూర్యప్రకాష్, పాలకమండలి సభ్యుల చొరవతో పలువురు భక్తులు విరాళాలను అందజేశారు. స్వయంగా షెడ్లు నిర్మించి, సమర్పించారు. తాజాగా ఇంద్రపుష్కరిణి ఎదురుగా ఉన్న రోడ్డులో కూడా షెడ్డు నిర్మాణం పూర్తి చేశారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..

అలాగే వసతి గదుల వెనుక భాగంలో వరుసగా రెండు బ్లాకులుగా 32 మరుగుదొడ్లు, స్నానాల గదుల నిర్మాణాలు వేగంగా చేపడుతున్నారు. ఆలయ పుష్కరిణి మార్గంలో ఉన్న మరుగుదొడ్లు, పర్యాటక డార్మెటరీలో ఉన్న మరుగుదొడ్ల కాంప్లెక్స్‌లతో పాటు ఇవి అదనంగా వినియోగంలోకి రానున్నాయి. ఇంద్రపుష్కరిణి అభివృద్ధికి డిజైన్‌లో మార్పులు కారణంగా పనులకు సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నంగా కేశఖండన శాలలో తలనీలాలను సమర్పించిన అనంతరం స్నానాలు చేసుకునేందుకు వీలుగా ఏకంగా 72 కుళాయిలను ఏర్పాటు చేశారు. గత నెల నుంచే ఇవి వినియోగంలోకి వచ్చాయి. మరోవైపు ఆలయ దర్శనానంతరం వెలుపలికి వచ్చే మార్గం పక్కనే ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు పనులు కూడా దాదాపుగా పూర్తయ్యాయి. అధిక సామర్థ్యంతో ఓ భక్తుడు వితరణ చేసిన దీనిని మరికొద్ది రోజుల్లోనే ప్రారంభించనున్నారు. అలాగే ఆలయ పరిసరాల్లోనే మరో 2 వీఐపీ రూములు, ఆధునీకరణతో గోశాల నిర్మాణాలు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఆలయానికి వస్తున్న భక్తులు తాజాగా కనిపిస్తున్న అభివృద్ధి పనులు, మార్పులు చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భక్తులకు మరిన్ని సౌకర్యాలు



అరసవల్లి క్షేత్రం ఎంతో విశిష్టమైన ప్రదేశం. ఆయురారోగ్యాలు కోరుతూ నిత్యం వేలాది మంది దర్శనాలకు వస్తుంటారు. రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల తాకిడితో కనీస సౌకర్యాలు సరిపోవడం లేదు. అందుకే దాదాపుగా దాతలు ఇస్తున్న విరాళాలతో మౌలిక వసతులు కూడా కల్పించేలా చర్యలు చేపడుతున్నాం. మినరల్ వాటర్, స్నానాల గదులు, మరుగుదొడ్లు, ఎండ, వానల నుంచి రక్షణగా జింకు షెడ్లు, వసతి గదుల నిర్మాణాలు చేపట్టేలా అత్యంత ప్రాధాన్యతతో పనులు జరిపిస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం.

– వి.హరిసూర్యప్రకాష్, ఆలయ ఈఓ

పేదరిక నిర్మూలనే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. జరజాంలో పలెపల్లెకు ఎంపీపీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ సర్కార్ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందన్నారు. అర్హులందరికీ నవరత్నాల సంక్షేమ పథకాలు చేరుతున్నాయన్నారు. వలంటీర్లు ఇంటి వద్దకే వెళ్లి పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు. అన్నివర్గాలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతివ్వాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక జరజాం పంచాయతీలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 6.60 కోట్లు ప్రయోజనం చేకూరిందని వివరించారు. మండల ప్రత్యేక ఆహ్వానితుడు మురళీధర్‌బాబా, ఎంపీటీసీ సభ్యుడు సీరపు శ్రీరాంమూర్తి, నాయకులు బెండు రామారావు, బొడ్డేపల్లి సుధాకర్, పక్క కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ వెల్లడి
- జి.సిగడాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా ప్రభుత్వమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు చేరువ చేస్తున్నారన్నారు. జి.సిగడాం సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసి అందుకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. అర్హులై ఉండి పథకాలు వర్తించకపోతే సంబంధిత గ్రామ వలంటీరు, సచివాలయం సిబ్బంది దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మంచినీరు లేక, కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. సంక్షేమ పథకాల మంజూరు కోసం ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలబడి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, స్థానిక సర్పంచ్ ముద్దాడ ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కీర్తి తవుడమ్మ, ఎంపీడీవో ఎస్.శ్రీనివాసరావు, ఏఈఈలు మహాదాసం రమేష్, బగాది బాగ్యలక్ష్మి, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీవో చోళ్ల సత్యనారాయణ, నాయకులు నాయన సింహాచలం, మహదాస్యం నారాయణరావు, ముద్దాడ గౌరీ, పనస తులసీ, మజ్జి రమణ, సువ్వాడ చండీప్రసాద్, తొండ్రోతు సురేష్, పిన్నింటి రామినాయుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, పల్లేటి సన్యాసిరావు, సర్పంచులు మావిడి శ్రీనివాసరావు, సురేషకుమార్, తొత్తడి రామారావు, బొల్లా జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

బలవంతపు రిటైర్మెంట్లు ఆపాలని వినతి



హరి జవహర్‌లాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

రణస్థలం: శ్యాంక్రగ్ పిస్టన్స్ అండ్ రింగ్స్ ప్లాంట్–2 పరిశ్రమలో యాజమాన్యం చేస్తున్న బలవంతపు రిటైర్మెంట్లను ఆపాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు కార్మిక, పరిశ్రమల ప్రభుత్వ కార్యదర్శి ఎం.హరి జవహర్‌లాల్‌ను సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వి.నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.అమ్మన్నాయుడులు అమరావతిలోని సచివాలయంలో కలిసి వినతి పత్రం శుక్రవారం అందజేశారు. పరిశ్రమలో కార్మికులకు 30 సంవత్సరాలు సర్వీసు పూర్తయిందే నేపంతో యాజమాన్యం అన్యాయంగా బలవంతపు రిటైర్మెంట్ చేస్తుందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్టాండింగ్ ఆర్డర్ ఉన్నట్లు ఇప్పటి వరకు కార్మికులకు, యూనియన్‌కు తెలియదన్నారు. కార్మికులకు సర్వీసు ఉండగానే యాజమాన్యం అక్రమంగా నిలుపుదల చేయడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 30 సంవత్సరాల సర్వీసు పూర్తయిందని 32 మంది కార్మికులతో యాజమాన్యం బలవంతంగా రిటైర్మెంట్ చేయించినట్టు పేర్కొన్నారు. మోడల్ స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం రిటైర్మెంట్ వయసు వచ్చేవరకు విధుల్లో కొనసాగించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్యాంక్రగ్ పిస్టన్స్ రింగ్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గొర్లె కిరణ్, నాయకుడు గొర్లె క్రిష్ణ ఉన్నారు.

'ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి'



సమీక్ష నిర్వహిస్తున్న ప్రత్యేకాధికారి ఆర్‌వీవీ ప్రసాదరావు

గార: స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని మండల ప్రత్యేకాధికారి ఆర్‌వీవీ ప్రసాదరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లా స్పందనకు వచ్చిన అర్జీలతో పాటు మండల స్థాయిలో జగనన్న చెబుదాం సమస్యపై వెంటనే ఆ శాఖకు సంబంధించిన అధికారి స్పందించాలన్నారు. ఫిర్యాదుదారుతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ రమణయ్య, మండల ఇంజినీర్ నక్క చక్రధరరావు, ఈవోపీఆర్డీ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.